ప్రత్యేక హోదా, విభజన హామీలు ముగిసిన అధ్యాయాలు కాదు

స్వార్థం కోసం ముగించబడిన అధ్యాయాలు

ప్రజా ఉద్యమాల ద్వారా కలిసి సాధించుకుందాం
జై భారత్ జాతీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర - విశాఖ: ప్రత్యేక హోదా, విభజన హామీలు ముగిసిన అధ్యాయాలు కావని, స్వార్థం కోసం ముగించబడిన అధ్యాయాలు మాత్రమేనని, ప్రజా ఉద్యమాల ద్వారా అందరం కలిసి సాధించుకునేందుకు సరైన సమయం వచ్చిందని జై భారత్ జాతీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వివి లక్ష్మీనారాయణ అన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు అధ్యక్షతన నిరసన దీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో అన్ని పార్టీలు ఇచ్చిన ఎన్ఓసీలతో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించి కొత్తగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ విభజన సమయంలో కొత్త ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఐదు సంవత్సరాలు ఇవ్వాలని విభజన చట్టం గురించి చర్చ సందర్భంగా రాజ్యసభలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రతిపాదించగా, ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ ఐదు సంవత్సరాలు సరిపోదని, పది సంవత్సరాలు ఇవ్వాలని ప్రతిపాదించిందని గుర్తు చేశారు. కానీ ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో ప్రత్యేక హోదా గురించి ఎక్కడా ప్రస్తావించకపోవడం దారుణమని విమర్శించారు. 2014 ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ మేనిఫెస్టోలలో ప్రత్యేక హోదా ఇస్తామని నమ్మబలికారని అన్నారు. 2014 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు దేశం, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పడిందని, ఆ సమయంలో కేంద్రంలో ఎన్నికైన బీజేపీ ప్రభుత్వం, ప్రత్యేక హోదా ఇవ్వలేమని, ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని ప్రకటించగా దానికి రాష్ట్రంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం వంత పాడిందని పేర్కొన్నారు. 2019 ఎన్నికలు సమయంలో ప్రత్యేక హెూదా అంశాన్ని అన్ని పార్టీలు మ్యానిఫెస్టోలో మరోసారి పొందు పరిచాయని తెలిపారు.

జగన్ తన ఎన్నికల ప్రచారంలో 25 మంది ఎంపిలను ఇవ్వండని, కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకొస్తానని నమ్మబలికి, గద్దెనెక్కిన తరువాత కేంద్రంలో ఉన్న బీజేపీకి ఎక్కువ మంది ఎంపీలు ఉన్నారు కాబట్టి మన అవసరం వారికి లేదని, అందువల్ల ప్రధానమంత్రిని ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరగలం తప్ప శాసించలేమని పేర్కొనడం వెనుక ఆయన స్వప్రయోజనాలు దాగి ఉన్నాయని అన్నారు. అధికార పార్టీ వైసీపీ, ప్రధాన ప్రతిపక్షాలైన టీడీపీ, జనసేన.. అన్నీ బీజేపీకి దాసోహమై రాష్ట్ర ప్రయో జనాలను తాకట్టు పెట్టాయని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో జై భారత్ జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి పోతిన వెంకట రామారావు, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఎజె స్టాలిన్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ కె ఎస్ వి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోడిదాసు సుధాకర్, ఆప్ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ సీతల్, ఏయూ విశ్రాంత ఆచా ర్యులు జివి నాయుడు, సీపీఐ నాయకులు జివిఎస్‌జె అచ్యుతరావు, కె.సత్యాంజనేయ,కసిరెడ్డి సత్యనారా యణ, ఆర్ శ్రీనివాసరావు, జి రాంబాబు, పి చంద్రశేఖర్, ఎం మన్మధరావు, నాయకులు డి.మార్కండేయులు, ఎ దేముడమ్మ, ఎస్.నాగ భూషణం, ఎస్.అప్పన్న, వి.నల్లయ్య, ఎ.ఆదినారాయణ, ఎం శ్రీనివాసరావు, బి అశోక్, ఎస్ సూరిబాబు, పైల ఈశ్వరరావు, పదాల గోవింద్, సిపిఎం నాయకుడు కృష్ణారావు ఆప్ కాంగ్రెస్, జై భారత్ పార్టీల నాయకులు కార్యకర్తలు, విద్యార్థి నాయకుడు సమయం హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మాగాంధీకి ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: అహింస, సత్యాగ్రహమే ఆయుధంగా మన దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయులు భారత జాతిపిత మహాత్మాగాంధీ అని జీవీఎంసీ అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, ఎస్.ఎస్.వర్మ, డాక్టర్ వి. సన్యాసిరావులు అన్నారు. మంగళవారం జీవీఎంసీ సమీపంలోనున్న వైయస్సార్ సెంట్రల్ పార్క్ వద్ద మహాత్మా విగ్రహానికి జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులతో కలసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "క్లీన్లీనెస్ ఈజ్ నెక్స్ట్ టు గాడ్లీనెస్" అనే మహా మంత్రాన్ని సూచించిన ఆ మహాత్ముని వర్ధంతి నాడు "జాతీయ పరిశుభ్రతా దినోత్సవం" గా మన దేశం ప్రకటించిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, డిసిఆర్ ఫణి రామ్, కార్యదర్శి నలనయ్య, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్: ప్రపంచ శాంతికి మార్గదర్శి జాతిపిత మహాత్మా గాంధీ అని, దేశానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ కొనియాడారు. మహాత్మా గాంధీ 76వ వర్ధంతి కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని పార్కులో మంగళవారం జరిగింది. డీఆర్ఓ కె.మోహన్ కుమార్‌తో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జాయింట్ కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేశమంతటిని అహింసా మార్గంలో ఒకే తాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యాన్ని అందించడంలో ప్రముఖ పాత్ర వహించారని చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ

పరిపాలన అధికారి ఈశ్వరరావు, వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొని గాంధీకి నివాళులర్పించారు.

గీతం ఎడుయూత్ మీట్‌లో "యువ ప్రభంజనం"



విశాలాంధ్ర - మధురవాడ: సమాజంలో మానవత విలువలను పెంచడానికి "కలిసి నడుద్దాం, కలిసి ఎదుగుదాం, ముందుకు సాగుదాం" అనే నినాదంతో పాటు మత్తు మందుల వినియోగానికి వ్యతిరేకంగా యువత ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక సంస్థ ఆర్ట్ ఆఫ్ లివింగ్ మంగళవారం నిర్వహించిన ఎడుయూత్ మీట్‌కు యువత పోటెత్తింది. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు, ఆధ్యాత్మిక వేత్త గురుదేవ్ రవిశంకర్ హాజరై యువతను ఉద్దేశించి చేసిన ప్రసంగం యువతలో చైతన్యం నింపింది. ప్రపంచంలో నేటి యువత తీవ్ర మానసిక వత్తిడలకు లోనవుతోందని వాటి నుంచి బయట పడడానికి కొందరు మత్తు పదార్థాలకు బానిసలగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థలో రెండు వేల మంది గీతం విద్యార్థులు సభ్యులుగా చేరి ప్రయోజనం పొందారని, చదువులో సహితం రాణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, నారాయణ విద్యా సంస్థల ఛైర్మన్ సింధూర, గీతం జిమ్‌సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి బూత్ కన్వీనర్లు కృషి చేయాలని టీడీపీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు తెలిపారు. పాయకరావుపేట, మంగవరం, కేశవరం గ్రామాలలో పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆధ్వర్యంలో టీడీపీ ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శిక్షణలో గ్రామాల్లో ఓటర్లు జాబితా సక్రమంగా ఉండేలా పరిశీలించాలన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులు, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. క్లస్టర్ ఇన్‌చార్జిలు కంకిపాటి వెంకటేశ్వరరావు, బొంది కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, చించలపు ప్రదీప్, చిక్కాల శ్రీను, మల్లపురెడ్డి రమాకుమారి, లెక్కల గోవిందు, కట్ట శ్రీను, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, వేములపూడి అప్పారావు, గుల్ల నాగరాజు, రాజాన ఆది, చిరుకూరి పేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ మెట్రిక్ హాస్టల్ తక్షణమే తెరవాలి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలోగల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా నిర్మించిన మహిళ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ తక్షణమే తెరిచి విద్యార్థినీలకు అప్పజెప్పాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కన్వీనర్ కె. రాజశేఖర్ కోరారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మహిళల పోస్ట్ మెట్రిక్స్ హాస్టల్ నిర్మాణం పూర్తయి సంవత్సరం దాటుతున్నా ఐటీడీఏ అధికారులు విద్యార్థినీలకు అప్పజెప్పకుండా కాలయాపన చేయడం తగదన్నారు. దూరప్రాంతాల



విద్యార్థినీలు బయట రూమ్‌లను తీసుకుని కాలేజీకి వస్తున్నారన్నారు. ముంచంగిపుట్టు మండల కేంద్రం నుంచి కాలేజీకి వెళ్లాలంటే కిలోమీటర్ల దూరం ఉన్నందుకు కొన్నిసార్లు వెళ్లలేక భయాందోళనలతో ఉంటున్నారన్నారు. ప్రాక్టికల్ పబ్లిక్ పరీక్షలు జరగనున్న తరుణంలో ఎక్కడ ఉండి చదువుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఐటీడీఏ అధికారులు సమస్యను గుర్తించి తక్షణమే నూతనంగా నిర్మించిన హాస్టల్ తెరిచి విద్యార్థినీలకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు పూరిస్తన్, కామేష్, అమృత, చింటు, రోహిణీ, మేఘన, అనురాధ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రసాదాల నాణ్యత విషయంలో ఉపేక్షించం: మంత్రి కొట్టు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దర్శించుకున్నారు. ఆయనకు కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి పూలమాల వేసి ఘనస్వాగతం పలికారు. ఈఓ స్వామివారి చిత్ర పటం అందజేసి, శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంత్రి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న దేవాలయాల్లో వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు. అదే విధంగా భక్తులకు కావలసిన కనీస సౌకర్యాలను మెరుగు పరిచామని అన్నారు. ప్రసాదాల నాణ్యత విషయంలో ఉపేక్షించేది లేదన్నారు. అదేవిధంగా ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం రిటైర్‌మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచామని అన్నారు. అయన వెంట విశాఖ డిసి, ఏసి, ఈఈలు, డిఈలు, ఏఈలు, సహాయ కార్యనిర్వహణాధికారులు, సూపరింటెండెంట్లు సిబ్బంది ఉన్నారు.

అంగన్వాడీ హెల్పర్ మృతి

విశాలాంధ్ర - చింతపల్లి: అంగన్‌న్వాడి హెల్పర్ పాంగి కాంతమ్మ మృతితో (49) ఆ కుటుంబం శోక సముద్రంలో మునిగిపోయిందని గిరిజన సంఘం నాయకుడు సాగిన చిరంజీవి అన్నారు. మండలంలోని లోతుగెడ్డ పంచాయతీ పిసిరి మామిడి గ్రామానికి చెందిన కాంతమ్మ రక్త పోటు క్షమించడంతో (బిపి డౌన్) మంగళవారం ఉదయం మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతి చెందిన అంగన్‌వాడి హెల్పర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

టెన్త్ మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర - పద్మనాభం: 2022 - 23 సంవత్సరంలో టెన్త్ మెరిట్ విద్యార్థులకు 5000 రూపాయలను భీమిలి నియోజకవర్గం శాసనసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయుచున్న నాగోతి నాగమణి మంగళవారం పద్మనాభం జిల్లా పరిషత్ హై స్కూల్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలమణి ఆధ్వర్యంలో అందజేశారు. బొగత హేమలత 547 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. విద్యార్థికి ప్రోత్సాహంగాను తల్లికి మూడు వేల రూపాయలు నగదును అందించారు. రెండవ స్థానంలో రామినేని అంజలి సాధించడంతో తల్లికి 2000 నగదును అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: రాష్ట్ర భవిష్యత్ కోసమే బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీవీఎంసీ స్థానిక కార్పొరేటర్ బోండా జగన్నాథం అన్నారు. ఆదివారం జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి నిర్వశిత కాలనీలో బాబు షూరిటీ -భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ విజయరామరాజు, జిల్లా కార్యదర్శి కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, సీనియర్ నాయకులు వర్రే రాంబాబు, ప్రగడ దానయ్య, పావాడ రమణమూర్తి, గండేపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో జంతు సంక్షేమ పక్షోత్సవాలు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం కేజె.పురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం జంతు సంక్షేమ పక్షోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు జంతు సంరక్షణ చట్టాల గురించి, జంతువులతో ప్రజలు ఏవిధంగా మెలగాలో అవగాహన కల్పించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.జె.పురం పశు వైద్యాధికారి డాక్టర్ పి.మణి, లక్ష్మణ్, ఖండివరం పశు వైద్యాధికారి డాక్టర్ గణేశ్ పాల్గొన్నారు.

తాడిలో ల్యాండ్ ఫీల్‌కు అనుమతులు ఇస్తే ప్రజల ప్రాణాలు తీసినట్లే

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తాడి గ్రామ రెవెన్యూ సర్వే 116లో లాండ్ ఫీల్‌కు అనుమతులు ఇస్తే ప్రజల ప్రాణాలు తీసినట్లే అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు ఆవేదన వ్యక్తం చేశారు. రసాయనిక వ్యర్థాల నిల్వ, శుద్ధి చేయడా నికి 50 ఎకరాల లాండ్ కేటాయించడం అంటే ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. ఫార్మా కంపెనీలు వల్ల వెదజల్లే కాలుష్యం కారణంగా ప్రజలు అనేక రకాల వ్యాధుల గురవుతున్నారని తెలిపారు. ఉపాధి అవకాశాలు ఇవ్వని లాండ్ ఫీల్‌కు ఎందుకు అనుమతులు మంజూరు చేశారని దొరబాబు ప్రశ్నించారు. గాలి, నీరు కాలుష్యం అయ్యే లాండ్ ఫీల్ రాంకీ సంస్థకి ఉపయోగం తప్ప ప్రజలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం తాడి గ్రామం తరలింపునకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓట్లు కోసం హామీల తప్ప ప్రజల సంక్షేమం కోసం ఆలోచించే పరిస్థితిలో ప్రభుత్వం లేదన్నారు. రోగాలు ప్రజలకు, రూపాయలు రాంకీ సంస్థ అయోధ్య రామిరెడ్డికి కట్టబెట్టే పనిలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి కృషి చేస్తుందని దొరబాబు ఆరోపించారు.

విభజన హామీలు అమలు చేయాలి: ఏఐవైఎఫ్



విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గాంధీ విగ్రహం వద్ద ఏఐవైఎఫ్ నిరసన కార్యక్రమం చేపట్టింది. గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.కన్నబాబు, వియ్యపు రాజు మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక తరగతి హెూదా, విభజన హామీలు అమలు చేయాలని, ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ నిధులు ఇవ్వాలిని, విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని, విభజన హామీల్లో భాగమైన జాతీయ విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావలసిన హక్కులను సాధించడంలో అధికార ప్రతిపక్ష పార్టీలు విఫలమయ్యాయని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువత భవిష్యత్ అంధకారంగా మారిందని అన్నారు. ఇప్పటికైనా అధికార, ప్రతిపక్ష పార్టీలు మేల్కొని రాష్ట్రంలో ఉన్న ప్రజల అభివృద్ధికి రాష్ట్ర హక్కులను సాధించడంకై కేంద్రంపైన ఒత్తిడి తీసుకురావాలని లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీకి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాబ్జి, ఫణీంద్ర, ఏఐవైఎఫ్ నాయకులు సాయి, శ్యామ్, పృధ్వి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ముత్తంశెట్టి

విశాలాంధ్ర - ఆనందపురం: మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం తర్లువాడ గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ బిఆర్‌బి నాయుడు ఆధ్వర్యంలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగో విడత కార్యక్రమంలో భాగంగా ఆనందపురం మండలంలో 1293 సంఘాలకు గాను 13701 అక్క చెల్లెమ్మలకు నాలుగో విడతగా 10.45 కోట్ల రూపాయలు మహిళల పొదుపు సంఘాల ఖాతాలో జమ చేసామని తెలిపారు. నాలుగు విడతలు కలిపి సుమారు 41 కోట్లు ఆసరా పథకం కింద నిధులు విడుదల చేశామన్నారు. అనంతరం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శోభారాణి, ఎంపీడీవో అడపా లవరాజు, తహశీల్దార్ లోకవరపు రామారావు, మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, జెడ్పీటీసీ కోరాడ వెంకట్రావు, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బోట్ల ధనలక్ష్మి రామకృష్ణ, సర్పంచ్ బీఆర్బి నాయుడు, జి.శ్రీను, ఏఎంసీ వైస్ చైర్మన్ అప్పలనాయుడు, మణి శంకర్ నాయుడు, రౌతు వెంకట్రావు, మహంతి శివాజీ, రౌతు శ్రీను, నాగభూషణ్, రంగారావు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను విస్మరించడం తగదు

విశాలాంధ్ర - గొలుగొండ: భారత స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ సామ్రాజ్య వాదులపై పోరాటం చేసి ప్రాణ త్యాగాలు చేసిన గిరిజన స్వాతంత్ర్య సమరయోధులను విస్మరించడం తగదని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పదాల వీరభద్రరావు అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారి తుపాకీ గుళ్ళకు బలైపోయిన గాం గంటం దొర మనవడు గాం బోడి దొరను గత అల్లూరి సీతారామరాజు శతజయంతోత్సవాల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకించి భీమవరంలో సభకు రప్పించుకొని ప్రజలను మభ్యపెట్టి పరపతి పెంచుకోవడానికి ఘనంగా సత్కరించడం జరిగిందని, ఆ తరవాత పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. లంకల వీధిలో ఉన్న గాం బోడి దొర స్వగృహానికి రాష్ట్ర అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఉపాధ్యక్షురాలు వాడపల్లి వెంకటరమణ అమ్మ, కోశాధికారి శ్యామల వరలక్ష్మి, కార్యదర్శి శివంగి నాగేశ్వరరావ తదితరులు వెళ్లి పరామర్శించారు.

ఐటీడీఏ షాపింగ్ కాంప్లెక్స్‌లో బహిరంగ మలవిసర్జన

విశాలాంధ్ర - అరకులోయ: ప్రముఖ పర్యాటక కేంద్రమైన గిరిజన మ్యూజియం పక్కన నిర్మించిన ఐటిడిఏ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద బహిరంగ మలవిసర్జన చేస్తున్నా పంచాయితీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండి పడుతున్నారు. పంచాయితీకి ఆదాయం వస్తే చాలు షాపింగ్ కాంప్లెక్స్ పార్కింగ్ స్థలం ఎలా ఉన్నా పర్వాలేదు అనే రీతిలో పంచాయతీ అధి కారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. పర్యాటకులు నిరంతరం వస్తుంటారని పార్కింగ్ స్థలం వాహనాలు ఆపి గిరిజన మ్యూజియం చూడడానికి వెళుంటారని, దుర్వాసన వెదజల్లుతుండడంతో ముక్కు మూసుకుని వెళ్ళవలసిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసన వల్ల షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలకు కొనుగోలుదారులు రావడం లేదని దీంతో తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పం దించి చర్యలు తీసుకోవాలని స్థానికులు పర్యాట కులు, దుకాణదారులు డిమాండ్ చేస్తున్నారు.

నాదెండ్లను కలిసిన కిల్లో రాజన్

విశాలాంధ్ర - జి.మాడుగుల: మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నాదెండ్ల మనోహర్‌ను విశాఖ రూరల్ జిల్లా జాయింట్ సెక్రటరీ కిల్లో రాజన్ మర్యాద పూర్వకంగా కలిశారు. గిరిజన ప్రాంతాల్లో అనేక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జనసేన పార్టీ ద్వారా పాడేరు ప్రజలకు రాజ్యాధికారం కల్పించి తగిన న్యాయం చేయాలన్నారు. గిరిజన హక్కులను కాపాడాలని కోరారు.

ఉపాధి కూలీ బకాయిలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: ఉపాధి బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌బి పోతురాజు డిమాండ్ చేశారు. మండలంలోని సాగర పంచాయతీ అడపవలసలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతనెల డిసెంబర్, జనవరి నెలల్లో 2 వారాల నుంచి 4 వారాలు కాఫీతోటల చుట్టూ రాతి కట్టడాలు పనులు చేశారన్నారు. కానీ నేటివరకు బిల్లులు అందక ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కూలీలకు బకాయి ఉన్న నిధులను వారి వ్యక్తిగత ఖాతాలో జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి.పూర్ణిమ్మ, టి.నూక రాజు, కె.బలరాం, టి.పాపారావు, చెడ్డ రఘు, కె.రాజేష్, బి.నూకరాజు, వి.సంతోష్, చెడ్డ రామూర్తి పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధమంటూ ముందస్తు అరెస్టులా...!

విశాలాంధ్ర - భీమిలి: వైసీపీ తీవ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని భీమిలి నియోజక వర్గం జనసేన నాయకులు డా పంచకర్ల సందీప్ అన్నారు. ఎన్నికలకు సిద్ధం పేరుతో సంగివలసలో వైసీపీ నిర్వహించిన సభపై జనసేన నాయకులు తీవ్రంగా స్పందించారు. ప్రధానంగా పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీతో బాక్సింగ్ చేయటం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నాయకులు అంతా పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.

సదరు వైసీపీ తీవ్రవాదులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికలకు సిద్ధం అంటూ పిలుపునిచ్చి పిరికి పందల్లా ముందస్తు అరెస్ట్ చేశారని ఆరో పించారు. ఈ కార్యక్రమంలో 9 వార్డుల అధ్యక్షులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

సైన్స్ కళాశాల మెస్‌ను పరిశీలించిన రిజిస్ట్రార్ జేమ్స్‌స్టీఫెన్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వ విద్యాలయం సైన్స్ కళాశాల విద్యార్థుల మెస్‌ను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలసి అక్కడే భోజనం చేసి భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం తయారీ విధానం కిచెన్‌లోకి వెళ్లి పరిశీలించారు. తరచూ మెస్‌లను వార్డెన్లు, సహాయక వార్డెన్లు తనిఖీలు చేయాలని, విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో, రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించే దిశగా నిరంతరం పనిచేయాలని సూచించారు. రిజిస్ట్రార్ వెంట చీఫ్ వార్డెన్లు ఆచార్య కె.రమేష్ బాబు, డాక్టర్ జి.వీర్రాజులు ఉన్నారు.

ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొన్న కారు ఒకరు మృతి



విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం మామిడిలోవ వద్ద పెందుర్తి వెళ్లే హైవే మార్గంలో వాహనం నెంబర్ ఏపీ 39 టీన్ 6989 కారులో ప్రయాణిస్తున్న కారు ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాంబాబు (35) అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్న మహిళకు తీవ్ర గాయాలు కాగా విశాఖపట్నం హాస్పిటల్ కు తరలించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ అప్పలరాజు తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

చోడవరంలో బరితెగించిన భూ కబ్జా రాయుళ్లు

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా శాసనసభ నియోజక వర్గమైన చోడవరంలో అధికార, ప్రతిపక్ష రాజకీయ నాయకులే విచ్చలవిడిగా భారీ భూ కబ్జాలకు పాల్పడుతూ అటు ప్రభుత్వ శాఖల అధికారులను, ప్రజలను తీవ్ర భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని రైతు, మహిళా, ప్రజా, కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. చోడవరం రెవెన్యూ సర్వే నెంబరు 82లో, నర్సీపట్నం - చోడవరం బి.ఎన్.ప్రధాన రహదారిని ఆనుకొని సుమారు 500 ఏళ్లకు పైగా చరిత్ర కలిగి, సుమారు 40 ఎకరాల్లో విస్తరించి, 1600 ఎకరాలకు పైగా ఆయకట్టు కలిగి, పట్టణానికి హృదయం వంటి పాత చెరువులో లీజు పేరుతో "గలీజు" చేస్తూ భూ దురాక్రమణలకు పాల్పడుతున్న వారిలో అధికార పార్టీకి చెందిన వారే కాకుండా ప్రధాన ప్రతిపక్షమైన తెలుగు దేశం పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే రాజు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడుల షేర్ వాటాలున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవే కాకుండా పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో కొనసాగిన, సాగుతున్న భూ కబ్జాల్లో రెండు ప్రధాన రాజకీయ పార్టీల నాయకులున్నట్లు స్థానికంగా విమర్శలున్నాయి. "నవ్వి పోదురు గాక మాకేంటి సిగ్గు" అన్నట్లు ప్రవర్తిస్తున్న చోడవరం శాసన సభ రా(చ)జకీయం వివిధ వర్గాల ప్రజలను, ప్రభుత్వ శాఖల అధికారులను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలో సీపీఐ నాయకుడు రెడ్డిపల్లి అప్పల రాజు ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ పాత చెరువులో భూ కబ్జాలను అరికట్టడంలో రెవెన్యూ, పంచాయతీ, ఎండోమెంట్స్

అధికారులు నీరు గార్చుతూ కబ్జా రాయుళ్లకు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. అధికార వై.సి.పి. ఎమ్మెల్యే, ప్రతిపక్ష టీడీపీ మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు, ఇతర నేతలు ఏకమై సంయుక్తంగా పాల్పడుతున్న భూ కబ్జాలపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని సి.పి.ఐ., రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు, అనుబంధ ప్రజా సంఘాల వారు డిమాండ్ చేస్తున్నారు.

కాంగ్రెస్ అధిష్టానం అవకాశం కల్పిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తా
మారుతి నారాయణ చక్రవర్తి

విశాలాంధ్ర - పాయకరావుపేట: కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం కల్పిస్తే పాయకరావుపేట (ఎస్సీ) ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే తనయుడు మారుతి నారాయణ చక్రవర్తి తెలిపారు. విజయవాడలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించి నియమించబడ్డ కో చైర్మన్ సోమ శేఖర్‌కు తన బయోడేటాతో కూడిన దరఖాస్తు అందజేసినట్లు తెలిపారు. తన తండ్రి మారుతి ఆదియ్య ఎమ్మెల్యేగా పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. అధిష్టానం తనకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే గెలుపొంది తీరుతానని ధీమా వ్యక్తం చేశారు. నియోజక వర్గంలోని నాలుగు మండలాల్లో తనకు అందరితోనూ మంచి అనుబంధాలు ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యే టికెట్ ఇస్తే నియోజవర్గంలో గెలిచి 2004 ఎన్నికల పునరావృతం చేస్తానని అన్నారు.

జీవో 296 ద్వారా ఇచ్చిన పట్టాలు రిజిస్ట్రేషన్ చేయాలి

విశాలాంధ్ర - పెందుర్తి : గత ప్రభుత్వం ఇచ్చిన జీఓ 296 ప్రకారం100 గజాల లోపు పేదవారి స్థలాలను రిజిస్ట్రేషన్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యుడు జగన్, పెందుర్తి జోన్ కార్యదర్శి బి. రమణి డిమాండ్ చేశారు. 2009 నుండి ఆ స్థలంలో నివాసం ఉన్న వాళ్ళందరికీ పట్టాలను మంజూరు చేసిన ప్రభుత్వం 2 సంవత్సరాల తర్వాత రిజిస్ట్రేషన్ చేస్తామని హామీ ఇచ్చిందని వారు పేర్కొన్నారు. కానీ గత టిడిపి ప్రభుత్వం ఆ పని పూర్తి చేయలేదు తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కూడా 5 సంవత్సరాల అవుతున్నప్పటికీ పట్టాలు రిజిస్ట్రేషన్ చేయలేదని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రిజిస్ట్రేషన్ ప్రారంభించాలని, లేని పక్షంలో ప్రజల్ని సమీకరించి పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.

షర్మిలా రాకతో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం కేజె.పురం గ్రామంలో మంగళవారం ఇంటింటా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పడాల కొండలరావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి చేపట్టిందన్నారు. అన్ని జిల్లాలలో పర్యటన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యేసు రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుడబండ రాజు తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల తీర్థానికి పైలా విరాళం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం సాగరం పంచాయతీ వాడపాడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారాములు తీర్థ మహోత్సవం కార్యక్రమంనకు మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు, స్థానిక తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 10వేలను తీర్థం నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ నాయకులు వంజువంజల గంగన్నదొర, మాడుగుల మండలం జనసేన పార్టీ అధ్యక్షులు గర్రెడ్డి శివాజి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తా
స్వతంత్ర అభ్యర్థి నాగోతి నాగమణి

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పర్యటించిన స్వతంత్ర అభ్యర్థి నాగోతు నాగమణి 2023లో 10వ తరగతిలో ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి 3వేలు రూపాయలు చొప్పున విద్యార్థులకు అందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు తన బృందం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికలలో బీమిలి నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయుచున్నట్లు తెలియజేశారు. ఎన్నికలలో విజయం సాధిస్తే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

వైభవంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ, శాంతినగరం శ్రీ సీతారామాలయంలో పుష్య బహుళ పంచమి త్యాగరాజస్వామి తిథిని పురస్కరించుకొని ప్రముఖ సంగీత విద్యాంసులతో త్యాగరాజ ఆరాధనోత్సవం మంగళవారం

వైభవంగా జరిపించారు. ప్రముఖ గాయని వైణిక విద్వన్మణి నోరి గాయత్రి, డి.వెంకట గౌరి, రోజారమణి, మూల శ్రీదేవి, నాగలక్ష్మి ముదలైన వారు పాల్గొన్నారు. టి.వి. యశోదానందన్ వైలిన్‌పై సహకరించగా ఎయిర్ గ్రేడెడ్ ఆర్టిస్ట్ ప్రముఖ మృదంగ విద్యాంసులు సుసరాపు సుబ్రహ్మణ్యం మృదంగ సహకారం అందజేసారు. ఏ.శ్రీరామ్, పి. వెంకట్రావు మృదంగంపై సహకరించగా వివిధ సంస్థలైన శర్వాణి సంగీత నిలయం, సంగము అకాడెమీ, శ్రీ లలిత సంగీత శిక్షణ కేంద్రం, సప్తస్వర అకాడమీ, సత్యరాజ్ సంగీత నిలయం వారి శిష్య బృందాలు పాల్గొని వీణానాదనం గాత్ర సుమాలతో త్యాగరాజ కీర్తనలతో అర్చన చేసారు.

1/70కి విరుద్ధంగా ఆవాస్‌యోజన గృహాలు

విశాలాంధ్ర - మారేడుమిల్లి: పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా రంపచోడవరం డివిజన్ 11 మండలాల్లో మంజూరైన గృహాలు నిజమైన ఆదివాసీ లబ్ధిదారులకు చెందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రంపచోడవరం డివిజన్ ప్రధాన కార్యదర్శి చవలం రాంబాబు దొర కోరారు. మారేడుమిల్లి మండలం మొదటి జాబితాలో మంజూరైన గృహాలు పీటీజీ కొండరెడ్లకు కాకుండా భర్త గిరిజనేతరుడు భార్య గిరిజన మహిళ అయి తండ్రి పేరు ఉపాధి కార్డు కలిగిన వారికి గృహాలు మంజూరు కాబడ్డాయని 1/70 చట్టానికి విరుద్ధంగా నాన్ ట్రైబల్‌ను చేసుకున్న మహిళ పేర్లను పథకం లో చేర్చడం తగదన్నారు. అటువంటి వారిని వెంటనే గుర్తుంచి జాబితా నుండి తొలగించాలని కోరారు.

మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - చీడికాడ: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కూరచా జయమ్మ ఆధ్వర్యంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ఆమె దృష్టికి పలు సమస్యలు తీసుకు వచ్చారు. అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. 23 పంచాయతీలకు ప్రభుత్వం అందించిన తడి పొడి చెత్త డస్ట్ బిన్‌ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం 2024-25 సంవత్సరాలకు సంబంధించిన అంచనా బడ్జెట్ ను ఎంపీటీసీలకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయప్రకాష్‌రావు, వైస్ ఎంపీపీలు ధర్మిశెట్టి స్వాతి, కిముడు చిన్నమ్మలు, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దినేష్ విహార్‌కు భారత సేవా రత్న అవార్డు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖలో అక్కయ్యపాలెం ప్రాంతంలో తాసుబెల్లి ఫౌండేషన్ నిర్వహించిన భారత సేవ రత్న అవార్డుల కార్యక్రమంలో గాజువాక, వడ్లపూడి ప్రాంతంకు చెందిన కర్రి దినేష్ విహార్‌కు భారత్ సేవ రత్న అవార్డు లభించింది. కరోనా సమయంలో రక్తం కొరతతో ఉన్న సమయంలో అనేకమంది లైవ్ డోనర్లను ఏర్పాటు చేయడం, నిరుపేద కుటుంబాలకు, కరోనా పేషెంట్లకు అనేక సేవా కార్యక్రమాలు చేసినందుకు గాను ఈ అవార్డు అందజేసినట్టు తాసుబెల్లి ఫౌండేషన్ చైర్మన్ శంకర్ నాయుడు, డాక్టర్ గిరి వర్మ ప్రశంసించారు. అవార్డు అందుకున్న దినేష్‌ను ఆప్ సబ్‌కి ఆవాజ్ ప్రెసిడెంట్ శివ వడ్లమూడి, సెక్రెటరీ కిరణ్ కుమార్, బావిశెట్టి అభినందనలు తెలియజేశారు.

సుప్రీంకోర్టు తీర్పు జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలిందని చోడవరం నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్య బాబు అన్నారు. చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిందన్నారు. చంద్రబాబు నాయుడుని ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు ఓ చెంపపెట్టు అన్నారు. అధికార గర్వంతో జగన్ రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పుడివి అని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైందన్నారు. సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలకు ఇప్పటికైనా జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు సిగ్గుపడాలన్నారు. ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు పెడుతూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తోందన్నారు.

ఫిబ్రవరి 16న సమ్మెను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-మధురవాడ: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వినాశకర విధానాలు తిప్పి కొట్టాలని సీఐటీయూ మధురవాడ జోన్ కమిటీ పిలుపునిచ్చింది. 16న దేశవ్యాప్తంగా కార్మికులు, శ్రామికులు సంయుక్తంగా భారీ సమ్మెతో పాటు, గ్రామీణ ప్రాంతాల బందుకు పిలుపు ఇచ్చినట్లు సిఐటియు మధురవాడ జోన్ కమిటీ తెలియజేసింది. ఈ సందర్భంగా కొమ్మాది సిఐటియు కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోన్ కార్యదర్శి పి.రాజ్ కుమార్ మాట్లాడుతూ కార్మికులు, కర్షకులతో జరిగే ఈ కార్యక్రమం గొప్ప దేశ భక్తియుతమైనదని తెలియజేశారు. ఈ సమ్మెలో ఆటో కార్మికులు తమ సమస్యలపై ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఆటో, ఇతర రవాణా కార్మికులు కూడా భాగస్వాములు అయ్యి, పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆటో యూనియన్ నాయకులు టి.రమేష్ బాబు, జి. చిన్నారావు, రాము తదితరులు పాల్గొన్నారు.

ఎంవీఆర్‌ని కలిసిన కొయ్య ప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్)ను రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ మంగళవారం రాత్రి ఎం వి ఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కొయ్య ప్రసాద్ మాట్లాడుతూ .రాజకీయాలతో సంబంధం లేకుండా చేస్తున్న సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని ఎంవిఆర్ ను కొనియాడారు. అలాగే కాంగ్రెస్ పార్టీ లోకి వస్తే పార్టీ తగిన గుర్తింపునిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే జగన్ ధ్యేయం



విశాలాంధ్ర - గొలుగొండ: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలనే సంకల్పంతోనే సచివాలయ వ్యవస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకురావడం జరిగిందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. మంగళవారం కొత్త మల్లంపేట గ్రామంలో సచివాలయం రైతు భరోసా కేంద్రం, జోగుంపేటలో 43 లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి జగనన్న అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. సుమారు 79 సచివాలయాలు నిర్మించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే 60 లక్షల రూపాయలతో రోడ్డుకి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జలపు మణి కుమారి, జెడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, వైస్ ఎంపీపీ జక్కు నాగమణి, వైఎస్ఆర్సిపి ప్రతినిధి జక్కు అప్పలస్వామి నాయుడు, సర్పంచ్ జువ్వల లక్ష్మి, సూపర్ సర్పంచ్ జువ్వల దేవుడు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్‌లో ముస్లింలకు ప్రాధాన్యం కల్పించండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: గత ముప్పై ఏళ్లుగా ప్రాతినిధ్యంలేని ముస్లిం మైనారిటీ వర్గాలకు ఈ సారైనా న్యాయం చెయ్యాలనే వినతితో విశాఖ జిల్లా తెలుగుదేశం ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు విశాఖ జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును మంగళవారం పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన పల్లా ముస్లిం మైనారిటీల న్యాయబద్ధమైన కోరికను అధిష్టా నానికి తెలియచేసి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు అబ్దుల్ చిన్న రెహమాన్ మీడియాతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలోని 34 అసెంబ్లీ నియోజక వర్గాల్లో ముస్లిం ఓటర్లు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయగల స్థాయిలో ఉన్నారని, 1994 నుంచి నేటివరకూ ముస్లింలకు ఉత్తరాంధ్ర జిల్లాలో ఎటువంటి అవకాశం లభించలేదని ఆవేదన వ్యక్తం చేసారు. వినతి అందజేసిన వారిలో రాష్ట్ర ముస్లిం నాయకులు మహమ్మద్ జఫ్రుల్లా, మహమ్మద్ సలీం, షేక్ బాబ్జి, షేక్ కాలేషా, విశాఖపట్నం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ రహంతుల్లా, మహమ్మద్ గౌస్, నాయకులు షేక్ రఫీ,షేక్ యాసిన్, సయ్యద్ హుస్సేన్, సయ్యద్ తానూష, అబ్దుల్ అజీజ్, అబ్దుల్ రహీం, నజర్,సయ్యద్ రబ్బాని, మహమ్మద్ అహ్మద్, జమిల్ అహ్మద్, ఆర్జిఎండి హిమాయత్ తల్లా, నౌషద్ తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఆనందపురం: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆనందపురం మండల విద్యాశాఖ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మంగ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్యను పెంచడానికి పిల్లలకు రుచికరమైన పౌష్టికాహారం అందించాలనే మంచి లక్ష్యాలతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలవుతుందన్నారు. మంచి లక్ష్యాలతోను ప్రారంభించినటువంటి ఈ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యాలకి విరుద్ధంగా ఈ పథకాన్ని నీరుగారుస్తున్నాయన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే రూ.10 వేలు వేతనం ఇస్తామని హామి ఇచ్చారని అయినా అమలు కాలేదన్నారు. ప్రతి నెలా 5వ తేదీ లోపు వేతనాలు, బిల్లులు ఇవ్వాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చెయ్యాలని, 12 నెలలకు వేతనాలు ఇవ్వాలని, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు రూ.20/-లకు పెంచాలన్నారు. 2 నెలలకు ఒకసారి వర్కర్లతో ఎంఇఓలు సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంకండి

విశాలాంధ్ర - రంప చోడవరం: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం ప్రొసిడింగ్ ఇచ్చిన అధికారులంతా పక్కాగా పనిచేయాలని రంప చోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐటీడీఏ సమావేశపు హాల్‌లో సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఒక్కొక్క మండలంలో ఎన్ని పోలింగ్ స్టేషన్‌లు ఉన్నవి ఒక్కొక్క సెక్టార్ పరిధిలో ఎన్ని పోలింగ్ స్టేషన్‌లు ఉన్నవి ఆరా తీసారు. పోలింగ్ స్టేషన్‌లలో మౌలిక సదుపాయాలు రోడ్డు సదుపాయాలపై ఆరా తీసారు. రంప చోడవరం నియోజక వర్గం 399 పోలింగ్ బూత్‌లకు 59 మంది సెక్టార్ అధికారులు, 18 మంది నోడల్ అధికారులను నియమించటం జరిగిందన్నారు.

ఈ సమావేశంలో నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్‌లు ఎన్‌వివి సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్‌లు టి.లక్ష్మణ్, ఇందిరా బాయి పాల్గొన్నారు.

రెండవ రోజు కొనసాగిన ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన విద్యుత్ పంపిణీ సంస్థల ప్రతిపాదనలపై ప్రజాభిప్రాయ సేకరణ రెండవ రోజైన మంగళవారం కొనసాగింది. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా విశాఖపట్నం ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో మహాత్మాగాంధీ కాంస్య విగ్రహానికి ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సివి నాగార్జున రెడ్డి, సభ్యులు ఠాకూర్ రామసింగ్, పివిఆర్ రెడ్డి, ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి, ఏపీఎస్పీడీసీఎల్ ఏపీసీపీడీసీఎల్ సిఎండి కె.సంతోషరావు, సంస్థ డైరెక్టర్లు బి.రమేష్ ప్రసాద్, డి చంద్రం, ఎవివి సూర్యప్రతాప్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యుత్ పంపిణీ సంస్థలు (ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్) ఏపీఈఆర్సీకి సమర్పించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదిక (ఎఆర్ఆర్), మరియు బహుళ వార్షిక కాల వ్యవధి 2024 నుంచి 2029 నియంత్రణ కాలానికి సంబంధించి ఏపీజెన్కో సమర్పించిన నెట్వర్క్ ఆదాయ అవసరాల నివేదికలపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం వర్చువల్ విధానంలో విశాఖ కేంద్రంగా ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి నాలుగు రోజుల పాటు జరుగుతున్న కార్యక్రమంలో రెండవరోజు 20 మంది వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ సర్కిల్, డివిజన్ కార్యాలయాల్లో పాల్గొని వారి అభిప్రాయాలను తెలియజేశారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి

విశాలాంధ్ర - దేవీపట్నం: యువత చేదు వ్యసనాలకు దూరంగా ఉండాలని రంప చోడవరం వెంకటేశ్వరరావు యువతకు పిలుపునిచ్చారు. దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలోని బ్యాంకు ఆఫ్ బరోడా ఎదురుగా యువతకు అవగాహన కల్పించారు. నాటు సారాకు బానిస కాకుండా లోన్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయనతో పాటు ఎస్సై కెవి నాగార్జున, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్ గణనీయ వృద్ధి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: జేఎస్ డబ్ల్యూ పెయింట్స్, 5 సంవత్సరాల క్రితం కార్యకలాపాలు ప్రారంభించినప్పటి నుండి వ్యాపారంలో పరిశ్రమ వృద్ధి కంటే 5 రెట్లు అధిక వృద్ధిని నమోదు చేసింది. ఆర్థిక సంవత్సరం 2022లో రూ. 1,000 కోట్లు దాటిన తర్వాత, జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్ ఇప్పుడు 15 నెలల్లో రూ.2,000 కోట్లు రన్-రేట్‌ను తాకింది. రూ.2,000 కోట్ల కంటే ఎక్కువ టర్నోవర్‌తో ఆర్థిక సంవత్సరం 2024ని ముగించడానికి కంపెనీ సరైన దిశలో ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 9 నెలల్లోపే రూ. 1,500 కోట్ల మార్కును అధిగమించి, మరింత తక్కువ వ్యవధిలో తన తదుపరి రూ. 1,000 కోట్ల ఆదాయాన్ని సాధించగలమన్న విశ్వాసంతో కంపెనీ ఉందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పార్థ్ జిందాల్ చెప్పారు.

పెదరామభద్రపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పెద్దరామబద్రాపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాన్ని వైసీపీ పాయకరావుపేట ఇన్‌చార్జ్, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్, వైసీపీ మండల అధ్యక్షులు చిక్కాల రామారావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, బొద్ద శ్రీదేవి, కోడా కోటేశ్వరరావు, త్రిపర్ణ సత్యనారాయణ, మేడిశెట్టి శ్రీను, కొంకిపూడి రామకృష్ణ, గంపల సత్తిబాబు, త్రిపర్ణ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి శాంసంగ్ గెలాక్సీ ఏఐ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రీమియం సెగ్మెంట్ రెండంకెల వృద్ధిని సాధిస్తున్న భారతదేశంలో శాంసంగ్ యొక్క ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌లు చక్కటి ప్రదర్శన కనబరిచాయని ఆ సంస్థ ప్రతినిధి టీఎం రోహ్ తెలిపారు. భారతదేశంలో గెలాక్సీ ఎస్ 23 సిరీస్ అమ్మకాలు గెలాక్సీ ఎస్ 22 సిరీస్‌తో పోలిస్తే 1.4 రెట్లు అధికంగా ఉన్నాయన్నారు. ఎస్ 23 యొక్క శక్తివంతమైన పనితీరు ఎపిక్ కెమెరా సామర్థ్యాల కారణంగా ఇది సాధ్యమైనదన్నారు. "ఈ సంవత్సరం, మేము గెలాక్సీ ఎస్ 24 సిరీస్‌తో ఏఐ యొక్క శక్తిని ఏకీకృతం చేయడం ద్వారా పరిశ్రమ నమూనాను మార్చామన్నారు. సాంసంగ్ గెలాక్సీ ఎస్ 24 సిరీస్‌తో, గెలాక్సీ ఏఐ ద్వారా వినియోగదారు అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చాలని మేము గట్టిగా నమ్ముతున్నామన్నారు.

డోర్‌స్టెప్ డెలివరీ సేవలు తీసుకువచ్చిన ఐకియా

విశాలాంధ్ర - విశాఖపట్నం: ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన స్వీడిష్ ఓమ్నిచానెల్ గృహోపకరణాల రిటైలర్ ఐకియా, తమ ఈ-కామర్స్ డెలివరీలను మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లో వేల సంఖ్యలో పిన్ కోడ్‌లకు ప్రారంభించినట్లు వెల్లడించింది. ఐకియా స్టోర్‌ల వద్ద షాపింగ్ చేయడానికి సమీపంలోని నగరాలు, పట్టణాల నుండి వస్తోన్న వేలాది మంది కస్టమర్‌ల ఉత్సాహం, డిమాండ్ మరియు సందర్శనలను చూస్తూనే ఉన్నందున ఈ సేవల విస్తరణ జరిగిందని సానే పుల్వెరెర్ చెప్పారు.

కౌన్సెలింగ్ ద్వారా ఉపాధ్యాయ పదోన్నతులు

విశాలాంధ్ర - రంప చోడవరం: గిరిజన సంక్షేమ శాఖ రంప చోడవరం పరిధిలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు ఆశ్రమ పాఠశాలల నందు ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను పదోన్నతులు ద్వారా భర్తీ చేయనున్నట్లు డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖాధికారి కె.అబుసలేం తెలిపారు. ఫిబ్రవరి 3న ఐటీడీఏ పథక నిర్వహణాధికారి ఆదేశాలతో ప్రమోషన్ కౌన్సిలింగ్‌కు అర్హులైన అభ్యర్థులు తమ సర్వీస్ రికార్డు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని పేర్కొన్నారు.

చలి తీవ్రతతో గిరిజనులు ఇక్కట్లు

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: చలి తీవ్రతతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 10 గంటల వరకు సూర్యకాంతి లేకపోవడంతో ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు ఎముకలు కొరికే చలితో ఇబ్బందులు పడుతున్నారు. చలి తీవ్రతను తట్టుకోలేక మంటలు వేసి చలి కాగుతున్నారు. సాయంత్రం మూడు గంటల సమయానికి చలిగాలులు వేస్తూ గిరిజనులను ఇబ్బందులు పాలు చేస్తుంది.

గొయ్యిలో ఇరుక్కుని మూగజీవి మృతి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: మండల కేంద్రంలోని గ్యాస్ గొడౌన్ ఎదురుగా జాతీయ రహదారి నిర్మాణదారులు కల్వర్టు నిర్మాణానికి తీసిన గొయ్యిలో మూగజీవి మంగళవారం ఇరుక్కుపోయింది. స్థానికులు గమనించి గొయ్యిలో ఇరుక్కుపోయిన మూగజీవిని బయటకు తీసేందుకు ప్రయత్నించారు. రెండు గంటలపాటు స్థానికులు మూగజీవిని బయటకు తీసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. నురగలు కక్కుతూ మూగజీవి మృతి చెందింది. కల్వర్టు నిర్మాణాలు పూర్తయిన గొయ్యిలను కప్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణాలకు తీసిన గొయ్యిలను కప్పించి మూగజీవాల మృత్యువాతలను నివారించాలని గిరిజనులు కోరుతున్నారు.

ఫ్యాబ్ ఇండియా బిగ్ స్ప్రింగ్ సేల్స్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఫ్యాషన్ ప్రియులకు శుభవార్తనందిస్తూ 'బిగ్ స్ప్రింగ్' సేల్స్ తో ముందుకొస్తోంది ప్రముఖ ఫ్యాషన్ స్టోర్ సంస్థ ఫాబ్ ఇండియా. దేశంలోని తమ 350కి పైగా ఉన్న స్టోర్‌లతో పాటు ఆన్ లైన్ వేదికగా ఈ బిగ్ సింగ్ సీజన్ ను నడపనున్నట్లు ప్రకటన చేసిందని బిగ్ స్ప్రింగ్ గురించి ఫ్యాబ్ ఇండియా రిటైల్ అధ్యక్షుడు అజయ్ కపూర్ చెప్పారు. జనవరి 9, 2024 నుంచి తమ ఫాబ్ స్టోర్ సంబంధించిన ఫాబ్ ఇండియా యాప్ ద్వారా లేదా ఫాబ్ ఇండియా డాట్ కామ్ వెబ్ సైట్ ద్వారా వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తాడి గ్రామాన్ని తరలించాకే ప్రజాభిప్రాయ సేకరణ చేయండి

విశాలాంధ్ర - పరవాడ: మండలంలోని తాడి సమీపంలో ఫార్మా పారిశ్రామిక వ్యర్థాల నిల్వ కేంద్రం ఏర్పాటు కోసం మంగళవారం పరవాడ తహశీల్దారు కార్యాలయం వద్ద జాయింట్ కలెక్టర్ జాహ్నవి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ అర్ధాంతరంగా ముగిసింది. రాంకీ తలపెట్టిన నిల్వ కేంద్రం ఏర్పాటుకు వ్యతిరేకంగా తాడి గ్రామస్థులు, నాయకులు, ప్రజా సంఘాల నేతలు ఆగ్రహించారు. తాడి గ్రామాన్ని తరలించకుండా మరో వ్యర్థాల నిల్వకేంద్రం ఏర్పాటు చేస్తే ఒప్పుకోబోమని హెచ్చరించారు. జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు అభ్యంతం వ్యక్తం చేసారు. తాడితో పాటు ఫార్మా ప్రభావిత గ్రామాలకు సమాచారం ఇవ్వకుండా ఎలా ప్రజాభిప్రాయ సేకరణ చేపడతారని ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్యం, యోగక్షేమాలే తమకు ముఖ్యమని, వారికి వ్యతిరేకంగా ఎలాంటి పనులు చేపట్టినా అడ్డుకుని తీరుతామని స్పష్టం చేసారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు కూడా తీవ్రంగా వ్యతిరేకించారు. మాజీ ఎంపీపీలు పైల జగన్నాధరావు, మాసవరపు అప్పలనాయుడు తదితరులతో కలిసి వచ్చిన ఆయన అధికారులు, రాంకీ యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. తాడితో పాటు సమీప గ్రామాలైన తానాం, పరవాడ, లంకెలపాలెం, సాలాపువానిపాలెం గ్రామాలకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని మండిపడ్డారు. ఇప్పటికే ఉన్న వ్యర్థాల నిల్వ కేంద్రంతో సమీప గ్రామాలు కాలుష్యం కోరల్లో చిక్కుకున్నాయని ఆవేధన వ్యక్తం చేసారు. నిల్వకేంద్రం విస్తరణకు మరో 50 ఎకరాలు కేటాయిస్తే ఈ ప్రాంతం పరిస్థితి ఏమిటిని ప్రశ్నించారు. తాడిని తరలించిన తర్వాతే పజాప్రాయ సేకరణ మొదలు పెట్టాలని డిమాండ్ చేసారు. సీపీఎం, సీఐటీయు నాయకులు లోకనాధం,గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ మరో వ్యర్థాల నిల్వ కేంద్రం ఏర్పాటైతే ప్రజల నెత్తిన మరో కుంపటి పెట్టినట్టేనని మండిపడ్డారు. పచ్చని గ్రామాల మధ్యలో మరో వ్యర్థాల నిల్వకేంద్రానికి అనుమతిస్తే ప్రజా జీవనం నాశనమవుతందని ఆవేధన వ్యక్తం చేసారు. అనంతరం ప్రజాభిప్రాయ సేకరణను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పలు వినతి పత్రాలు అందజేసారు. దీంతో జేసీ మాట్లాడుతూ అన్నీ పరిశీలించిన తర్వాత మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చిన్నికృష్ణ, పీసీబీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

విశాలాంధ్ర - పీఎం పాలెం: ఎండాడ, లా కాలేజ్ రోడ్‌లో ఉన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా సేవదాల్ అధ్యక్షులు దాడి రమేష్ నిర్వహణలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు , జిల్లా పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి , రాష్ట్ర, జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మన్లు సుజాత సత్యనారయణ, పేర్ల విజయ చంద్ర, కార్పొరేటర్లు రెయ్యి వెంకట రావు , జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గుపల్లి అప్పలరాజు , జోనల్ ఇన్ చార్జులు అల్లంపల్లి రాజ బాబు, మారుతి ప్రసాద్, ధర్మ రావు , బి.పద్మ వతి, జిల్లా అధ్యక్షులు బోని శివ రామ కృష్ణ , పెంద్ర అప్పన, రాష్ట్ర , జిల్లా వివిధ డైరెక్టర్లు శ్రీదేవి వర్మ , యువ శ్రీ, పాత్రుడు, సువాడ శ్రీదేవి, రాజేశ్వరి , మోహన్ , రామప్పాడు , రాష్ట్ర , జిల్లా పార్టీ మరియు అనుబంధ విభాగల సభ్యులు రఘు రాజు , మధు సంపతి , రమేష్ , సూరి బాబు , పార్టీ నాయుకులు అప్పల నాయుడు , పి.వి నారాయణ్ , అయింత శెట్టి గోపి , మంచాల మల్లేశ్వరి , రాజ కుమారి, కిషోర్, ఆశా తదితరాలు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ వనిత వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో

గాంధీజీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పీఎంపాలెం ఫ్రెండ్స్ వనిత వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. అధ్యక్షులు జ్యోతికమల అధ్యక్షతన మహా విశాఖ 6వ వార్డు పీఎంపాలెం పరిధి తులసినగర్ వాకర్స్ పార్కులో ముందుగా మహాత్మునికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం రేవళ్లపాలెం వద్ద గల అమ్మఒడి బాలల సంరక్షణ కేంద్రంలో ఉన్న సుమారు 40 మంది చిన్నారులకు రాత్రి భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి చిన్నారి, కోశాధికారి విజయలక్ష్మి, అమ్మఒడి ప్రతినిధులు తదితరులు పాల్గున్నారు.

చీడికాడ: మండలంలోని తురువోలు యంపిపి పాఠశాలలో మహాత్మాగాంధి వర్ధంతి సందర్భంగా మంగళవారం చీడికాడ వాసవిక్లబ్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనాదు అప్పారావు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

అనంతరం దివ్యాంగులకు స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సెక్రటరీ బత్తుల నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ పుట్టా నానాజీ, ప్రసాద్ కొండలరావు, శ్రీను, ఈశ్వరరావు, పుట్టా మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు, వెంకటరావు, సాయి, దేవుళ్ళు పాల్గొన్నారు.

భీమిలి: గ్రామ స్వరాజ్య స్థాపన కోసం ఆయా గ్రామాల్లో ఉండే యువత ముందుకు రావాలని బోయవీధి గ్రామ పెద్దలు కాసరపు దుర్గారావు, కొక్కిరి కాశీడు, అరసవిల్లి పోలిరాజు, చింతల ఎల్లయ్య అన్నారు. గాంధీజీ 76వ వర్ధంతి సందర్భంగా భీమిలి జోన్ 3వ వార్డులో ఉన్న మత్స్యకారుల గ్రామం బోయవీధిలో గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా స్థానిక యువతకు వారు ఒక సందేశాన్ని ఇచ్చారు. బ్రిటిష్ వారి కబంద హస్తాలు నుండి దేశాన్ని కాపాడటంలో ఎంతోమంది పెద్దలు అహింసా, హింసా మార్గంలో ఎనలేని పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఇతర పెద్దలు, యువత పాల్గొన్నారు.

మాకవరపాలెం: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాకవరపాలెంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి వివిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ గాంధీ ఆశయాలను, సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని భారతదేశ పౌరులందరూ దేశాభంశీఓష్త్రం రేపటి పౌరులైన విద్యార్థిని విద్యార్థులు దేశ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అచ్యుతరామయ్య, ఉపాధ్యాయులు, సి ఆర్ ఎం టి రామచంద్ర పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల కణితి గాంధీ బొమ్మ సెంటర్లో వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు.

వైసిపీ సీనియర్ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వైసిపి జిల్లా కార్యదర్శి ప్రగడ వేణు బాబు, సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు ప్రగడ శ్రీనివాస్, వార్డు కార్యదర్శి ముద్దపు దామోదర్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి, సచివాలయం కన్వీనర్ దుగ్గపు దానప్పలు, గాజువాక సోషల్ మీడియా కన్వీనర్ బోండా గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్‌లో జర్నలిస్ట్‌లు, పూజ్య బాపూజీ వర్ధంతిని 89, 92, 93, 98 వార్డుల్లో ఆయా పార్టీల రాజకీయ అభిమానులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు నిర్వహించారు.

సత్యం అహింస..ఆయుధాలుగా మలచి...మన దేశానికి స్వాతంత్రాన్ని, సంపాదించిన త్యాగమూర్తి పూజ్య బాపూజీ...మోహన్ దాస్ కరంచంద్ గాంధీ సందర్భంగా వర్ధంతి మహాత్ముని..త్యాగనిరతిని స్మరించుకుంటూ గాంధి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

విశాఖ సిటీ: క్షమాగుణం, ప్రేమ గాంధీజీ ప్రపంచానికి అందించిన సందేశమని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ అన్నారు. మంగళవారం ఉదయం గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని ఏయూ గాంధీ అధ్యయన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ రచించిన హరిత గాంధేయం పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ స్వేచ్చను ఆస్వాదిస్తున్న మనం స్వాతంత్ర్యంకోసం త్యాగాలు చేసినవారిని గుర్తుచేసుకోవాలన్నారు. గాంధీజీ తత్వాన్ని, ఆలోచనలను నేటి తరానికి అందించే విధగా కేంద్రం సేవలు అందించాలని సూచించారు. గాంధీజీ, అంబేద్కర్ ఆలోచలన మధ్య సారూప్యతలను వివరించారు.

గొలుగొండ: మండలంలో ఏటిగైరంపేట గ్రామంలో వాసవి క్లబ్ యూత్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వాసవి యూత్ ప్రెసిడెంట్ వెచ్చ సత్యనారాయణ వి శ్రీనివాసు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

పెందుర్తి: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుదంగా అహింసా మార్గంలో పోరాడి,యావత్ భారతజాతికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు.

కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొరపల్లి అప్పారావు,సింహాచలం,సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన సంతోష్,చిక్కాల సతీష్,సుంకర శేఖర్,కండిబోయిన మాధవి,కొత్తపల్లి అప్పలరాజు, మోహన్,శివ, తదితరులు పాల్గొన్నారు. అలాగే పెందుర్తి శాఖ గ్రంథాలయంలో మహాత్మా గాంధీ 77వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి బి సూర్య కళ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గాంధీజీ చిత్రపటానికి విశ్రాంత ఉద్యోగి జగదీశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు.

విశాఖ వేదికగా మూడోసారి టెస్ట్ మ్యాచ్

సిద్ధమవుతున్న స్టేడియం

విశాలాంధ్ర - పీఎం పాలెం: విశాఖ వేదికగా మరోసారి క్రీడ సంబరానికి తెరలేచింది. మూడో సారి టెస్టు మ్యాచ్ నిర్వహణకు పీఎంపాలెంలోని ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియం ముస్తాబవుతోంది. వచ్చే నెల 2 నుంచి 6 వరకు భారత్- ఇంగ్లాండ్ జట్ల మధ్య ఈ మ్యాచ్ జరగనుంది. అభిమాన క్రికెటర్లను ప్రత్యక్షంగా చూడాలని క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదే స్టేడియంలో ఇప్పటి వరకు రెండు టెస్టు మ్యాచ్ లు జరగ్గా, రెండింటిలోను భారత జట్టు విజయం సాధించింది. మూడోసారి జరిగే ఈ మ్యాచ్‌లో తిరుగులేని విజయాన్ని దక్కించుకోవాలని క్రికెట్ అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. టెస్ట్ మ్యాచ్ కు కీలకమైన పిచ్ పనులు ఇప్పటికే స్టేడియంలో ఊపందుకున్నాయి. ప్రేక్షకులు మ్యాచ్ ను వీక్షించేందుకు అనువుగా ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో గ్యాలరీలను ముస్తాబు చేస్తున్నారు. కుర్చీలను శుభ్రపరుస్తున్నారు.

గత రెండు మ్యాచ్‌ల్లో భారీ విజయం

విశాఖ మైదానం తొలి సారిగా 2016లో టెస్ట్ మ్యాచ్ ఆతిథ్యం ఇచ్చింది. ఆ ఏడాది నవంబరు 17-21 మధ్య జరిగిన మ్యాచ్ లో భారత్-ఇంగ్లాండ్ జట్లు తలపడ్డాయి. భారత జట్టు 246 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. రెండో టెస్టు మ్యాచ్ 2019 అక్టోబరు 2-6 తేదీల మధ్య భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగింది. భారత జట్టు జట్టు 203 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. ఈసారి ప్రత్యర్థి ఇంగ్లాండ్ కావడంతో ఫలితం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. వచ్చే నెల 2 నుంచి 6వ తేదీ వరకు జరగనున్న టెస్టు మ్యాచ్‌లో భాగంగా భారత్, ఇంగ్లాండ్ జట్లు మంగళవారం సాయంత్రం వైజాగ్ చేరుకున్నాయి. వారికి ఏసీఏ తరపున విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు.

విజయం పాఠశాలలో రహదారి భద్రతపై అవగాహన

విశాలాంధ్ర - కొమ్మాది: పీఎంపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కొమ్మాది విజయం స్కూల్ ఆవరణలో రహదారి బద్రతపై అవగాహనా సదస్సు మంగళవారం నిర్వహించారు. ముందుగా మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పి.ఎం.పాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సి.ఐ కాంణారావు అధ్యక్షత వహించగా, గ్రీన్ వ్యాలీ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీమతి ఉమారాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని "మత్తుకు దూరంగా మనవాళ్ళకు దగ్గరగా ఉందాం" అనే అంశంపై ప్రసంగించారు. ముఖ్యంగా పాఠశాలల్లో విద్యార్థుల రక్షణతో పాటు వ్యక్తిగత బద్రిత కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఐఐటీ విజేతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయం స్కూల్ ప్రిన్సిపాల్ డా.కె. విజయలక్ష్మి, ఎమ్. వెంకటరావు గారు తదితరులతో పాటు స్కూలు సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 22 నుంచి బెంగుళూరులో ఇండియావుడ్ ప్రదర్శన

విశాలాంధ్ర/విశాఖపట్నం: బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఉడ్ వర్కింగ్, ఫర్నీచర్ ప్రొడక్షన్ టెక్నాలజీపై 'ఇండియావుడ్ 2024' ఫిబ్రవరి 22 నుంచి 26వ తేదీ వరకు జరగనుంది. ఇది ఇండియా వుడ్ 13వ ఎడిషన్. ఈ ప్రదర్శనలో 950 పైగా కంపెనీలు, 50 పైగా దేశాల నుంచి 75 వేలకు పైగా వాణిజ్య సందర్శకులు విచ్చేయనున్నారు. ఇది 75 వేల స్క్వేర్ మీటర్ల ఎగ్జిబిషన్ ప్రాంతం. ఈ ఈవెంట్ తాజా ఆవిష్కరణలు, సాంకేతికతపై ఒక అవగాహన అందిస్తుంది. ఎన్నో నెట్‌వర్కింగ్ అవకాశాలను కూడా అందిస్తుంది. ఇండియా వుడ్ 2024 అనేది ఈవెంట్ చరిత్రలో అతిపెద్దది. ప్రపంచంలో ఉన్న పరిశ్రమ నాయకులు, సాంకేతికత సరఫరాదారులు, కొనుగోలుదారులను ఒకచోట చేర్చుతుంది. సెమినార్లు, వర్క్‌షాప్‌లు, ప్యానెల్ చర్చలు జరుగుతాయి. అత్యాధునిక మెషినరీ, టెక్నాలజీ, మెటీరియల్స్, సామాగ్రి, ఫిట్టింగ్‌లు, హార్డ్‌వేర్, కాంపోనెంట్‌లు, పరిశ్రమ సేవలు ఉంటాయి.

నాయీబ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అనకాపల్లి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం జరిగింది. స్థానిక గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారి కోవెల దగ్గర ఉన్న అనకాపల్లి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘ కళ్యాణమండపం నందు సంఘ గౌరవ అధ్యక్షులు కొణతాల జగన్నాథరావు నాయుడు జగన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షులు మెలిపాక ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కందికొండ గంగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సంఘ గౌరవ అధ్యక్షులు కొణతాల జగన్నాథరావు నాయుడు జగన్ అనకాపల్లి జీవీఎంసీ 80 వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కరరావు దంపతులు తదితరులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. అధ్యక్షులు ద్రాక్షరపు వెంకటవరహాలు (రమణ), ప్రధాన కార్యదర్శి సూదికొండ మాణిక్యాలరావు, ఉపాధ్యక్షులు మెలిపాక ఈశ్వరరావు, మెలిపాక నాగబాబు, సహాయ కార్యదర్శులు కొడమంచిలి రవి, కింతాడ సాంబశివ రావు, కోశాధికారులు బయ్యవరపు నాగరాజు (పెదరాజు), కొడమంచిలి నూకరాజు, కన్వీనర్లుగా కందికొండ గంగరాజు, పైడివాడ గణేష్, కార్యవర్గ సభ్యులుగా గణపర్తి అంకుల్ మాస్టర్, ద్రాక్షారపు జగన్ ,అన్నవరపు భాస్కరరావు, తణుకు తాతారావు, కాపారపు శంకరరావు, సూదివరపు సత్తిబాబు, బయ్యవరపు కన్నారావు, పసుపులేటి ఈశ్వరరావు, కోడూరు శివ, యర్రవరపు రాజు, గౌరవ సలహా సభ్యులుగా మల్లవరపు నానాజీ, ద్రాక్షారపు సోములు (చిన్న) తగరంపూడి నరసింగరావు, తాతపూడి గోవింద తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - జీకేవీధి: జీకేవీధి మండలం పెదవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం

పిఆర్‌టియు క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జీకేవీధి మండల పిఆర్‌టియు బాధ్యులు కుమార్ శరభ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి తగ్గి సత్యనారాయణ చేతుల మీదుగా వీటిని ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిబ్బంది చలపతిరావు, రాంబాబు, శ్రీనివాస్, గోవింద్ పడాల్, ఆనంద్, మోహన్‌రావు, గోవింద్, సోమరాజు, సుమర్ణ కుమారి, ప్రియాంక, నవభారతి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుండి నూకాలమ్మ, చిన్నతల్లి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృద్ధురాలిపై హత్యాయత్నం: నిందితుడు అరెస్టు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : వృద్ధురాలిపై హత్యాయత్నం చేసి, ఆమె మెడలో ఉన్న బంగారు ఆభరణాలను దోపిడీ చేసిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి దోపిడీ చేసిన నగలను రికవరీ చేసినట్లు జిల్లా ఎస్పీ కే.వీ.మురళీకృష్ణ తెలిపారు. జిల్లా ప్రధాన కేంద్రంలో గల గవరపాలెంలో ఈనెల 26న రాత్రి సమయంలో అదే ఏరియాలో సిటీ కేబుల్ లో మెకానిక్ గా పని చేస్తున్న మల్ల గోవింద అనే వ్యక్తి కర్రీ లక్ష్మీనారాయణమ్మ అనే వృద్ధురాలు ఒక్కరే ఇంట్లోనూ గమనించి ఇంటిలోకి ప్రవేశించి ఆమె పేక నులిమి చంపేయాలని ప్రయత్నం చేసి చనిపోయిందనుకొని నిర్ధారించుకొని ఆమె మెడలో ఉన్న ఆరున్నర తులాల బంగారు గొలుసును దోపిడీ చేసినట్లు వృద్ధురాలు కుమారుడు కర్రీ నాగరాజు వెంకట కిషోర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సిటీ కేబుల్‌లో మెకానిక్ గా పని చేస్తున్న మల్ల గోవింద అనే వ్యక్తి వాళ్ళ అమ్మను చంపి ఒంటి మీద ఉన్న బంగారాన్ని దోచుకుపోదామనే ఉద్దేశ్యముతో ఇంట్లోకి ప్రవేశించి నగలు దోపిడీ చేశాడన్నారు. ఈ కేసులో ముద్దాయి అయిన మల్ల గోవిందను దువులోకి తీసుకున్నట్లు తెలిపారు.ఈ మీడియా సమావేశంలో అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణ రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పి వి.సుబ్బరాజు, అనకాపల్లి టౌన్ ఎస్.హెచ్.ఓ జి.శంకర్రావు, ఎస్సై పి.సింహాచలం పాల్గొన్నారు.

పనులు చేయకుండానే శిలాఫలకాలు

విశాలాంధ్ర - ఆనందపురం: ఎక్కడైనా మనం పనులు చేసి అభివృద్ధి చేస్తాం అనే సూచికగా శిలాఫలకాలను ఆవిష్కరించిన నాయకులు చూసాం కానీ ఇక్కడ అలా కాదు పనిచేయకుండానే పూర్తి చేసినట్లు ఫలకాలు పెట్టేశారు. వివరాల్లోకి వెళితే ఆనందపురం మండలం లొడగలవానిపాలెం పంచాయతీ పరిధిలోని నేలతెరు గ్రామంలో రోడ్లు వీధి కాలువల వేయకుండానే వేసినట్లు శిలాఫలకాలు పెట్టడంతో గ్రామస్తులు అవక్కయ్యారు.

నేలతేరు బంక వెంకట లక్ష్మి ఇంటి నుండి బంక వరదేశి ఇంటి వరకు సిసి రోడ్డు కాలువలు ఏర్పాటు చేసినట్లు శిలాఫలకం ఏర్పాటు చేసి పనులు చేపట్టినట్లు ఆదివారం భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు చేతుల మీదగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ శిలాఫలకంలో 20 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు పనులు పూర్తయినట్లు ఉండగా శిలాఫలకం మూడో లైన్‌లో బంక వరదేశి ఇంటి నుండి అసలు పనులే ప్రారంభం కాలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు, నాయకులు పరిశీలన చేసిన తర్వాతనే ఫలకాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

వీధికొళాయిల మరమ్మతు తక్షణమే చేపట్టాలి

విశాలాంధ్ర - అరకులోయ: అరకులోయ నియోజకవర్గ మండల కేంద్రంలోని పెద్దలబుడు గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు ఐదు రోజుగా రక్షిత మంచినీటి వీధి కుళాయి మంచి నీరు సరఫరా కావటం లేదని స్థానిక గిరిజన మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, సురక్షిత మంచినీరు కోసం మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే మంచి నీరు కొళాయిలు మరమ్మత్తులు చెయ్యాలని, మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించలని స్థానిక మహిళలు విజ్ఞప్తి చేస్తున్నారు, గ్రామంలో ప్రజలు వీది కుళాయిలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, గత ఐదు రోజులుగా కొళాయి రాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సంబంధిత పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించాలని ఆదివాసి గిరిజన మహిళా సంఘం డిమాండ్ చేసారు, తక్షణమే సమస్య పరిష్కారం చెయ్యాలని,మరలా సమస్య పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు వి వి జయ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో ఐద్వర్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వివి జయ,ఆదివాసి గిరిజన మహిళా సంఘం మండల సెక్రెటరీ కె శశికళ మండల కమిటీ సభ్యులు సన్యాసమ్మ సుమిత్ర, తదితరులు పాల్గొన్నారు.

రియల్‌మీ 12 ప్రో సిరీస్ 5జీ ఆవిష్కరణ

విశాలాంధ్ర/విశాఖపట్నం: అత్యంత విశ్వసనీయ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ రియల్‌మీ తన ప్రీమియం నెంబర్ సిరీస్‌లో సరికొత్త రియల్‌మీ 12 ప్రో సిరీస్ 5జీని ఆవిష్కరించింది. రెండు అద్భుతమైన స్మార్ట్‌ఫోన్‌లను పరిచయం చేసింది. రియల్‌మీ 12 ప్రో ప్లస్ 5జీ, రియల్‌మీ 12 ప్రో 5జీ.. ఇవి రెండు నెక్స్ట్ జెన్ ఇమేజింగ్ స్మార్ట్‌ఫోన్‌లుగా ఉన్నాయి. ఇది రియల్‌మీ 'మేక్ ఇట్ రియల్' బ్రాండ్ స్ఫూర్తితో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. రియల్‌మీ 12 ప్రో ప్లస్ 5జీ తదుపరి తరం ఇమేజింగ్ సాంకేతికతను పరిచయం చేస్తుంది. పూర్తి-ఫోకల్-లెంగ్త్, లాస్‌లెస్ జూమ్ సామర్థ్యాలను ఎనేబుల్ చేయడానికి అత్యాధునికమైన పెరిస్కోప్ టెలిఫోటో సాంకేతికతను, క్వాల్‌కామ్ సహకారంతో అభివృద్ధి చేయబడిన యాజమాన్య మాస్టర్‌షాట్ అల్గారిథమ్‌ను కలిగి ఉంది. రియల్మీ 12 ప్రో ప్లస్ 5జీ అనేది రియల్‌మీ నుంచి వచ్చిన తాజా ప్రీమియం స్మార్ట్‌ఫోన్. ఇది యువ వినియోగదారుల కోసం ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీని ఎలివేట్ చేస్తుంది. ధర రూ.25,999 నుంచి ప్రారంభం.

నేడు పలు నూతన భవనాలు ప్రారంభం

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలకు చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా నిర్మించిన పలు నూతన భవనాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ బుధవారం ప్రారంభించనున్నట్లు వైసీపీ మండల అధ్యక్షులు జోగా కొండబాబు తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - సీలేరు: గిరిజనులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, జ్వరాలను అశ్రద్ధ చేయరాదని దార కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే.హిమబిందు అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శివారు కొండజర్త గ్రామంలో ఆదివాసీలు జ్వరాలతో బాధపడుతున్నారనీ ఆశా కార్యకర్త సమాచారంతో వైద్య సిబ్బంది ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యాధికారి, వైద్య సిబ్బంది గుమ్మిరేవుల పంచాయితీ చెరుకుమడత గ్రామం నుంచి ఐదు కిలోమీటర్లు వాగులు, వంకలు దాటుకొని కాలినడకన కొండజర్త గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో 80 మంది గిరిజనులకు వైద్యాధికారి హిమబిందు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. 18 మంది జ్వర బాధితులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్‌పీలు నాగమణి, లోవ కుమారి, ఏఎన్ఎం మత్స్యకొండ, సీత పాల్గొన్నారు.

ఘనంగా బొడ్డేడ ప్రసాద్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - మునగపాక: అందరి అభిమాన నేత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సారథి, ఆంధ్ర ప్రదేశ్ గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ 50వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మునగపాకలోని ఆయన కాంపు కార్యాలయం వద్ద జరిగిన వేడుకలకు జిల్లాలో అన్ని నియోజకవర్గాల నుంచి రాజకీయ ప్రముఖులు హాజరై ప్రసాద్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని నర్సీపట్నం, పాయకరావుపేట, పెందుర్తి శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ , గొల్ల బాబురావు , అన్నంరెడ్డి అదీప్ రాజు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాయకరావుపేట, అనకాపల్లి సమన్వయకర్తలు

జోగులు , భరత్ కుమార్ తదితరులు ప్రసాద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రసాద్ బర్త్ డే నేపథ్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. 6000 మంది పేదలకు దుప్పట్లు, టీ షర్ట్స్ పంపిణీ చేశారు.

2న సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండల సాధారణ సర్వసభ సమావేశాన్ని వచ్చే నెల 2వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ కె.కిరణ్ కుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి అరిసెల సీతమ్మ అధ్యక్షతన ఫిబ్రవరి 2వ తేదిన శుక్రవారం ఉదయం 10 గంటలకు సర్వసభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు మండల పరిధిలోగల 23 పంచాయతీల ఎంపీటీసీలు సర్పంచులు మండల స్థాయి అన్ని శాఖల అధికారులు తప్పకుండా సమయానికి హాజరుకావాలని ఎంపిడిఓ కిరణ్ కుమార్ కోరారు.